# దివ్యదర్శనం

రాచపూటి రమేష్

‘‘నాయనా! వీటన్నిట్లో మేము పడీపడీ లేచుండాము! తమాసకత కాదురా నాయనా బంగ్లా డ్యూటీ అంటే! అయ్యగారొచ్చేందుకు గంట ముందు గానే గెస్టౌసు రూము బీగం చెవి ఇప్పించుకోవాల. ఏసీ పని చేస్తావుందా లేదా చూసుకోవల్ల! అరగంట ముందు గీజర్ ఆన్ చేసి, వూదు కడ్డీలు ఎలిగించి పెట్టుకోవల్ల. ఫ్లాస్కులూ, మినరల్ వాటర్ బాటిళ్ళు, కారియర్లు, కప్పులు, సాసర్లు అటెండరుతో కడిగించి రెడీగా పెట్టుకోవాల. దోమలకు మేట్లు అమర్చి, రూములో వాసన స్ప్రే కొట్టిపించాల. సవాలక్ష విష యాలు ఇలావరిగా చూసుకోవల్ల. ఇంక ఆఫీసు ఫైళ్లూ, నోట్లు, రిపోర్టులు సరేసరి. అయ్యోరు ఫైట్లో, బండో దిగి తిరిగి ఏ నారాయణాద్రో ఎక్కే దంకా గుండెలరిచేతిలో పెట్కోని డింకీలు కొట్టా వుండల్లా. కొండ మీద దరిసినానికి, రూము లకు పడరాని పాట్లు పడల్ల. తిరపతిలో సర్కారు ద్యోగమూ, మజాకానా? సర్లే గానీ, నాకింకో నెయ్యదోసె చెప్పి, స్ట్రాంగ్‌గా కాఫీ కొట్టించు. తలకాయ తిరగ తావుండాది’’. వుపన్యాసం ముగించి బిత్తరపడతా చూస్తున్న శేఖరాన్ని పురమాయించినాడు యూడీసీ పరంధామయ్య.


పొద్దున్న ఏడింటికే జనతా హోటల్లో జనం కిటకిటలాడుతా వున్నారు. కౌంటరు మీద బెల్లు నిర్విరామంగా మోగుతూ వుంది. సెర్వర్ల కేకలూ, కాఫీ కప్పుల మోతలతో మిళితమై ఆ వాతావరణం అంతా వింత శోభగా కన్పిస్తోంది.

బంగారు గోపురంపై బాలభానుని ఉదయకిరణాలు పడి మెరవడం చూపరులకు కనువిందు చేస్తోంది. బ్రహ్మోత్స వాలకు తరలివచ్చిన భజన బృందం...తిరునామాలూ, బోడిగుండ్లతో, కోలాటాలూ, చెక్క భజనలతో గోవిందనామస్మరణ చేసుకుంటూ వీధి వెంబడి వెళుతోంది.

నెయ్యిదోశె ఆరగిస్తూ పరంధామయ్య తన వాక్ప్రవాహాన్ని కొనసాగించాడు.

‘‘కొండడ్యూటీ అంటే సామాన్యం కాదురా శేఖరం. ఆఫీసరు మూడు గంట్లకు జరిగే పొర్లు దండాలకు మొక్కోని వున్నాడనుకో.. ఇంక మనకా రాత్రి నిలువు జాగారమే. బ్రహ్మోత్సవాలు, న్యూ ఇయర్ టైములల్లో ఇంక మనపాట్లు చెప్పేందుకలివేలేదులే. దేవస్థానం గుమాస్తాల కాళ్ళూ, గడ్డాము పట్కుని బతిమలాడి ఆ రద్దీలో రూములకు, దర్శనాలకు ఏర్పాటు జేయించల్ల. అంతా మన ఖర్మ అనుకో!

ఇప్పుడు వచ్చేవోడు గూడా సామాన్యుడు కాదు. మనల్ని మన ఆఫీసుని తవ్విపాతెయ్యగల అడిషనల్ డైరెక్టు. అసలే బ్రహ్మోత్సవాల టైమూ! కొండంతా జనాలతో కిటకిటలాడతా వుంది. నాకా, ఇంట్లో అల్లుడూ, కూతురు దిగేసి వుండారు. నీకు మనాఫీసరిచ్చిన రెండు లెటర్లు చేతిలో బెట్టి నేను ఎలబారేస్తా.



కొత్తనుకోకుండా నువ్వు వీటిని తీస్కొని జెఇఒ కేంపాఫీసు కాడికి ఎళిపోయి కేంప్‌క్లర్క్‌కు వాటిని చెప్పెయ్యి. అకామిడేషను, దర్శనం కత వాళ్ళు చూస్కుంటారు. నాదముని వీధి పరందామయ్య చెప్పినాడని సీసీతో చెప్పేది మర్చిపోవద్దు. మిగ తాది వాళ్ళు చూసుకుంటారు. అవసరమైతే నా సెల్లుకు ఫోన్ చెయ్యి. నీ బండి తెచ్చింది మేల య్యింది. నీకు హోటలు బయటనే బస్సుంటాదిలే.'' అని కాఫీ తాగడం ముగించి, బ్రేవుమని తేన్చి, సర్వర్ల మాటలు ఖాతరు చేయకుండా పళ్లెంలోనే చేతులు కడిగి, రుమాలుతో తుడుచుకుంటూ ఇరవై ఎనిమిది రూపాయల బిల్లు శేఖరం చేతిలో పెట్టి లేచాడు పరంధామయ్య.

గురుతరమైన బాధ్యతను తన నెత్తిన తోసి కను మరుగౌతున్న పరంధామయ్యను చూసి బాధతో నిట్టూర్చాడు శేఖరం. కౌంటర్లో బిల్లు చెల్లించి, హోటలు బయట వున్న తన స్కూటరు స్టార్టు చేసి జేబిలోని సిఫార్సు వుత్తరాలతో బాటు జేఈవో ఆఫీసు వైపు కదిలాడు.

"ఏవిటయ్యా ఈ వుత్తరాలు? తలా తోకాలే కుండా రాసిస్తే కన్సిడర్ చేస్తారనుకున్నావా? అసలే గరుడసేవ ముందురోజు, రిజర్వేషన్లూ, రెకమెండే షన్లు చెల్లవని తెలీదా మీ బాసుకి, సీఎం ప్రోగ్రా ముందని అన్ని కాటేజిలూ బ్లాకు చేసుకుందాము. ఎస్ఎమ్‌సీ, ఎస్‌పీటీ ఖాళీ లేవు, రామ్‌బగీచా అసలు కుదరదు. వెయ్యిరూపాయలిచ్చి, పీజీహెచ్ కాటేజీలో, టీబీ గెస్ట్ హౌస్ బుక్ చేసే దమ్ముందా మీ వోళ్లకు..సర్లే, సర్లే, పదిగంట్లకు జెఈవో వస్తాడు కలువు. కల్సిమాట్లాడు.''

దాదాపు ఒకటిన్నర గంట క్యూలో నిలబడి, కాళ్లలో సత్తువ హరించుకుపోగా చివరికి జెఈవో హెడ్ క్లర్క్ ముందు నిలబడే సరికి తారెత్తుకొచ్చింది శేఖరానికి.

అడిషనల్ డైరెక్టర్ సరిగ్గా పన్నెండింటికి ఆయన తన పరివారంతో సహా వేంచేస్తాడు. ఆ పాటికి తాను అకామిడేషను, దర్శనపు టోకెన్లతో తిరుమల టోల్‌గేట్ వద్ద సిద్ధంగా వుండి, వాళ్ల క్వాలిస్ నంబరును పట్టుకుని, సరాసరి కాటేజీ వద్దకు తీసి కెళ్లాలి. ఈలోగా తన చావు తాను చావాలి.

***

ఎక్కడో శ్రీకాకుళం దగ్గర పల్లెటూరు శేఖరానిది. కష్టపడి సర్వీస్ కమీషన్ పరీక్ష పాసై, నాన్ లోకల్ కోటాలో తిరపతిలో ఉద్యోగంలో చేరి సంవత్సరం కూడా కాలేదు. ఇప్పట్లో జోన్‌వన్‌కు పోయే అవ కాశం కూడా లేదు. ఇంతలోనే ఈ అవస్థలు దాపు రించాయి.

ఒంటరిగా రూం తీసుకుని వుంటున్నాడు. సుబ్బయ్య మెస్సులో భోజనం...ఒంటికి పడక నానా అవస్థ పడుతున్నాడు. ఆఫీసులో రేయింబవ ళ్లు వున్న చాకిరీతో బాటు ఈ కొండ డ్యూటీలు ఒకటి...

ఉడ్‌లాండ్స్ హోటల్ ముందున్న టీ కొట్టులో పొగలు కక్కే చాయ్ తాగడంతో ప్రాణం లేచి వచ్చి నట్లయింది శేఖరానికి. తొమ్మిదిముప్పావుకల్లా

**తిరిగి ఆఘమేఘాల మీద సీఆర్వో చేరుకొని చాంతాడంత వరుసలో- చివర చీమలాగా నిల్చుని... ఎలాగైతేనేం... పరంధామయ్య అందజేసిన నాలుగు వందలలో వరాహస్వామి అతిథి గృహంలో ఒక గది, మరో జీఎన్‌సీ కాటేజీకి కంప్యూటరు టికెట్లు పొందగలిగాడు. క్షణకాలం పాటు ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండెరు చక్రవర్తిలా ఫీలయ్యి, వెంటనే కర్తవ్యం గుర్తుకొచ్చి స్కూటరుపై టోల్‌గేట్ వద్దకు లగెత్తాడు. రిలాక్సయ్యే టైంలేదు.**

జెఇవో ఛాంబర్ ముందున్నాడు. పదిముప్పావు దాటుతున్నా ఆయనగారి జాడ లేదు. ఇలా కాదని జనాన్ని తోసుకొని...కాంప్ క్లర్క్ వద్దకు వెళ్లాడు మళ్లీ. చాలా సేపు ప్రాధేయపడ్డాక సీసీ ఉత్తరంపై ఏదో గెలికి మళ్లీ శేఖరానికిచ్చి సీఆర్‌వో ఆఫీసులో గదుల కేటాయించే క్లర్కుకిమ్మన్నాడు. సాయం త్రం ఆరింటికి వస్తే అర్చనానంతర దర్శనం టోకన్లు అందచేస్తానన్నాడు.

ఉరుకులు పరుగుల మీద ఆర్టీసీ బస్టాండు దగ్గ రున్న పిఆర్ఒ ఆఫీసుకు వెళ్లి, గంట క్యూలో నిల బడ్డాక, పిఆర్వో గుమాస్తా ఆ వుత్తరం చూసి, పెదవి విరిచి సూపరింటెండెంట్‌ను కలవమన్నాడు.

తాపీగా కిళ్లీ నములుతున్న సూపర్నెంటు ఆ వుత్తరం చూసి "లాభం లేదయ్యా. నా సబార్డినేటు సీసీ వాడు.. నాకు ఆదేశాలు జారీ చేస్తాడా? ముడి యాదు. ఈ లెటర్ తీస్కెళ్లి పద్మావతి గెస్టౌస్‌లో రిసె ప్షన్ డీఈవోతో గాని, ఓఎస్‌డీతో గాని ఇనీషల్ వేయించు. తరువాత చూస్తాం.'' అన్నాడు.

ఏడుపొక్కటే తక్కువైంది శేఖరానికి.

వేగంగా పద్మావతి గెస్ట్‌హౌస్ చేరుకొని, తేరి పార చూస్తే అక్కడ ఒఎస్‌డీ, డిఇఒ దొరగార్ల జాడ లేదు. బ్రహ్మోత్సవం డ్యూటీలో బిజీగా వున్నారట వాళ్లు. పన్నెండు గంటలు సమీపిస్తుండగా అదృష్ట వశాత్తు దొరవారు ప్రత్యక్ష్యమయ్యారు. వారిని కాళ్లావేళ్లా పడి, యథాశక్తి కంఠ స్తుతితో ప్రసన్నం చేసి, సంతకం వేయించాడు.

తిరిగి ఆఘమేఘాల మీద సీఆర్వో చేరుకొని చాంతాడంత వరుసలో- చివర చీమలాగా నిల్చుని... ఎలాగైతేనేం...పరంధామయ్య అందజే సిన నాలుగువందలలో వరాహస్వామి అతిథి గృహంలో ఒక గది, మరో జీఎన్‌సీ కాటేజీకి కంప్యూ టరు టికెట్లు పొందగలిగాడు. క్షణకాలం పాటు ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండెరు చక్రవర్తిలా ఫీలయ్యి, వెంటనే కర్తవ్యం గుర్తుకొచ్చి స్కూటరుపై టోల్‌గేట్ వద్దకు లగెత్తాడు. రిలాక్సయ్యే టైంలేదు.

దాదాపు గంటసేపు టోల్ గేట్ వద్ద నిల్చుని, కొంగలా మెడసాచి, గేటు వద్ద ఆగే కార్లలో మను షులను, నెంబరు ప్లేట్లను చూసుకుంటూ, ఆత్మారా ముడిని యథాశక్తి జోలపాడుతూ కాలక్షేపం చేస్తుండగా- దిగబడింది అడిషనల్ గారి బూడిద రంగు క్వాలిస్ వేన్. అటెన్షన్‌లోకి వచ్చి సెల్యూట్ చేసాడు శేఖర్.

"ఎక్కడయ్యా మీ ఆఫీసరూ, జవాన్లు? సరేగాని ఎక్కడ దింపుతున్నావు మమ్మల్ని?..వాట్ నాన్సెన్స్! రెండు రూములు రెండు మూలల్లోనా? అసలు బుద్ధుందా నీకు? ఏవిటయ్యా నీ నిర్వాకం? మా అల్లుడు గారికి ఎలా జవాబు చెప్పుకోవాలి?'' అని రుసరుసలాడుతూ శేఖరం స్కూటర్‌ని అనుస రించాడు క్వాలిస్‌లో- టెర్రర్ మాస్టర్ రంగనాథం.

***

రంగనాథం మళ్లీ చివాట్ల స్తుతి మొదలు పెట్టాడు.

"ఏమిటయ్యా ఈ రూము? అసలు మతుండే తీసుకున్నావా? ఏసీ లేదు. బాత్రూంలో గీజరు పని చెయ్యడం లేదు. మంచం మీద దుప్పట్లు అసలు మార్చినట్లు లేదు. దిండు గలీబులు వుతికి ఏడాదై నట్లు వుంది. పైగా ఈ దోమల బెడద. అక్కడ మా అల్లుడిగారికిచ్చిన వరాహగిరి గెస్టౌసు ఎలాగుందో ఏంటో. సరే భోజనానికి పద మయూరాకు.''

రంగనాథం గారి గ్రహచారమో, శేఖరం నిద్రలే చిన వేళా విశేషమో!.. ఆ రోజు అన్ని హోట ల్లోనూ...మనుషులు నిలబడేందుకు కూడా స్థలం లేదు. చివరికి ఆకలికి తాళలేక అడిషనల్ గారితో బాటు కుటుంబసభ్యులు జనతా హోటల్లో పచ్చడి మెతుకులు కతికి తృప్తిపడక తప్పలేదు. శేఖరానికదే అమృతంలా తోచింది ఆకలిధాటికి. విందుభోజనా నికి అర్రులు చాచిన రంగనాథానికి అరికాలి మంట నెత్తికెక్కింది.

"పరువు తీశావు గదయ్యా అల్లుడి గారి ముందు!'' అని ఒంటికాలి మీద లేచాడు. అదేదో శేఖరం చేసిన నేరం అయినట్టు.

శేఖరానికీ చిర్రెత్తుకొచ్చింది. బ్రహ్మోత్సవాల టైములో మహామహులకే దిక్కులేదు. ఇసుకేస్తే రాలని జనం. వేళగాని వేళలో వచ్చి విందు భోజ నాలు వడ్డించాలంటే ఎలా కుదుర్తుంది? ఈ మాట లన్నీ గొంతులోనే దిగమింగుకున్నాడు.

"ఏమయ్యా...గుండ్రాయిలా అలా బిగుసుకు పోయావు? దర్శనపు ఏర్పాట్లు చూసేదేమైనా వుందా లేదా?'' అన్న ఫైర్ బ్రాండ్ రంగనాథం మాటలకు వులిక్కిపడి, మళ్లీ జేఈవో కాంప్ ఆఫీ సుకు బయల్దేరాడు శేఖరం. దర్శనపు టోకెన్లు సంపాదించడానికి- యోగిపుంగవునిలా.

అక్కడ వాతావరణం- గంగమ్మ జాతరను జ్ఞప్తికి తెచ్చింది. అప్పటికే యుద్ధానికి మోహరించిన వీరుల్లా యథాశక్తి కేంప్ ఆఫీసు గేట్ల ముందు, గోడ లపైనా, చెట్లపైనా, మెట్లు, డాబాపైనా కూడా బారులు తీరి వున్నారు జనాలు. శేఖరానికి ఏం చేయాలో పాలు పోలేదు.

రెండు గంటల మహా యుద్ధం తర్వాత చినిగిన చొక్కాతో, రేగిన జుట్టుతో ఒంటిమీద అక్కడక్కడా గాయాల గుర్తులతో గుంపునించి బయటపడ్డాడు శేఖరం. అతి కష్టం మీద నాలుగు టోకెన్లు సంపా

దించగలిగాడు. కానీ, అడిషనల్ గారి కుటుంబ సభ్యులు ఐదుగురు కదా. ఏం చావొచ్చి పడిందిరా నాయనా!? భారంగా నిట్టూర్చాడు.

అనుకున్నట్టుగానే..రంగనాథం గారు మళ్లీ మండిపడ్డాడు.

''ఏమిటయ్యా నీ నిర్వాకం...పంచపాండవుల్లా మేము ఐదుగురం అఘోరిస్తే నాలుగు మంచపుకోళ్లని నాలుగు టోకెన్లు పట్టుకొచ్చావు? సర్లే కానీ... మా అమ్మాయి, అల్లుడూ, పిల్లలూ దర్శనం చేసుకుని రేపొద్దునే గది ఖాళీ చేసి వెళ్ళిపోతారు. నాకు-రేపు సాయంత్రానికి మీ ఆఫీసర్తో మాట్లాడి ఒక ట్రయిన్ టికెట్లు ఫస్ట్ క్లాస్ ఏసీలో బుక్ చేయించు. అలాగే రేపు మాణింగ్ నా దర్శనానికి ఏర్పాట్లు చూడు. కుర్రాడివి ఏక్టివ్‌గా వుండాలి మరి...'' తిట్లతోనే ఎంకరేజ్ చేశాడు నవ్వుకుంటూ.

తనూ నవ్వాడు కానీ, అది ఏడ్వలేక నవ్వినట్టయ్యింది శేఖరానికి.

రాత్రి తొమ్మిదింటికి రంగనాథం కూతుర్ని, అల్లుణ్ని, పిల్లలను వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోంచి దర్శనానికి పంపి, శేఖరం తిరిగొచ్చేసరికి....

రంగనాథం బనీనూ, లుంగీతో కాటేజి బయట పడిగాపులు కాస్తూ కనిపించాడు. కాటేజి మొత్తం గాఢాంధకారంగా వుంది.

''ఏమైంది సార్?'' కంగారుగా అడిగాడు శేఖర్.

''ఏం కాటేజ్ తీసిచ్చావయ్యా బాబూ? అర గంట నుంచి కరెంటు లేదు. ఫ్యూజ్‌తో కుస్తీ పడ్డా. అటెండరు కోసం వెతికినా.. కరెంటాఫీసుకు ఫోన్ చేసినా లాభం లేదు.. ఇదిగో ఇలా ఆరుబయట దోమల సంగీతం వింటూ, తోలుకుంటూ జాగారం చేస్తున్నా...మంచి పనిష్మంటే...బాగుందయ్యా మీ ఆతిథ్యం...'' చిందులు తొక్కాడు రంగనాథం.

అంత చలిలోనూ...శేఖరానికి ముచ్చెమటలు పట్టాయి.

ఇంతలో... ఆపద్బాంధవుడిలా తెల్లటి బనీను, అడ్డపంచెతో ప్రత్యక్ష్యమయ్యాడు ఓ గిరజాల జుట్టువాడు. ''ఏంది సార్, నిండా టెన్షనుగా వున్నాడు వాద్దియారే... ఎన్న విశేషం?'' అంటూ నోటిలో వెత్తలి పాన్ నములుతూ అడుగుతున్నాడు. సన్నగా, పొడుగ్గా, ఆరణాల అరవ్వాడిలా వున్న అతన్ని చూసి ప్రాణం లేచి వచ్చినట్లయింది శేఖరానికి. నుదుట గంధపు బొట్టూ దానిమీద దిద్దిన తిరునామంతో నమళ్వార్లను తలపింపజేస్తున్నాడు.

కన్నీళ్లను దిగమింగుతూ తన బాధలను ఒకదాని తరువాత ఒకటిగా ఏకరువు పెట్టాడు శేఖరం.

''ఓస్! అంతదానే! దానికే రొంబ కష్టపడిపోయనారే! మాది ఈ కాటేజీనే. పక్క బ్లాకే. మావుడు ధర్మ దర్శనానికిపోయి వుండాడు. రాత్రికి రాడు. ఇంక నేను బయటనే పడుకుంటాను. మా రూములో ఫాన్ బాగా తిరగతావుండాది. సారును హాయిగా మా రూంలో మంచంమీద పణుకోమని చెప్పుమా. ఎందుకంత బేజారౌతావు.'' అన్నాడు.. తమలపాకు పుసుక్కున పక్కనే వున్న చెట్లలో వుమ్ముతూ.

శేఖరానికి ప్రాణం లేచివచ్చినట్లయింది.

''మేము ఎంతమంది వచ్చినా,
ఉచిత దర్శనానికే పోతాము సార్,
ఎన్ని గంటలు పట్టినా సరే. ఐదు
నూర్ల తక్కువ హుండీలో
వేయము. తిరుపతి నుంచి కొండ
పైకి నడిచివచ్చి మళ్లీ దర్శనం
తరువాత కూడా నడిచే దిగు
తాము. అది మా ఆచారము.
వేణ్ణీల్లూ, విందుభోజనాలు కొండ
మీద తాకము మేము.

''సార్... చపాతీ ఎక్కడా దొరకలేదు... మరేదైనా టిఫిన్..'' అంటూ నసిగాడు.

''ఏంది, ఇంత రాత్రి చల్లో ఏం పోతారు సాపాటుకీ, నాష్టాకీ, నా దగ్గిర వూరి నుంచి తెచ్చిన పులిహోర, తైర్‌సాదం వుండాది.. నేనింకా భోంచెయ్ లేదు. అందరం కలిసే తిందుము...'' అన్నాడు అరవ యాసలో.

శేఖర్‌కెందుకో అనుమానంగా వుంది... ఎంత వరకు నమ్మొచ్చో అని...

కానీ, ఆసరికే గిరజాల జుట్టువాడు స్టీలు కేరియర్ తీసి, మూడు స్టీలు ప్లేట్లలో పులిహోర, పచ్చడి వేసి, రంగనాథానికి, శేఖర్‌కు అందజేశాడు. కమ్మని వాసన తగలగానే రంగనాథం మంత్రముగ్ధుడిలా పులిహోర తినసాగాడు.

''మాది చిత్తూరు పక్కనే రాయవేలూరు. నాపేరు సంపత్తు. స్టీలుగిన్నెల వ్యాపారం కాట్పాడిలో. అసలు మేము తెలుగు వాళ్లమే. మా తాతకాలంలో చిత్తూరు నుంచి పోయి అరవదేశంలో వ్యాపారంలో పడిపోయినాము... ఎంత వేళకారిగా వున్నా, అదేనప్పా.... ఎన్ని పన్లున్నా గరుడసేవరోజుకి తిరపతిలో..పెరుమాళ్‌ని దర్శనం చేసుకోవాల....అదేదా నమ్మ వీట్టు ఆచారము...నాకు అదొక తృత్తి...'' అన్నాడు సంపత్తు పెరుగన్నాన్ని ఇద్దరి ప్లేట్లలో వడ్డిస్తూ.

అసలే ఆకలి మీద వున్నారేమో... తిరగమోత ఘుమఘుమలతో రుచిగా పులిహోర, పెరుగన్నం..అమృతంలా వుంది. సంపత్తు అచ్చు దైవసమానుడిలా కనిపించాడు.

కాసేపు అవీ ఇవీ మాటాడి తనతో తెచ్చుకున్న కంబళిని నేల మీద పరుచుకొని కాటేజీ వరండాలోనే నిద్రకుపక్రమించాడు సంపత్తు. లోపల రెండు మంచాలమీద... చెరో మంచం మీద ...ఫాన్ కింద నిద్రలో మునిగిపోయారు శేఖర్, రంగనాథం.

***

తిరుమల గిరులు చలి ముసుగునుంచి బయట పడలేదింకా...గంభీరమైన కంఠంతో ఆలపిస్తున్న సుప్రభాతానికి మెలకువ వచ్చింది రంగనాథానికి. ఎప్పుడు లేచాడో సంపత్తు- స్నానం చేసి, ఉతికిన ధోవతీ, ఉత్తరీయం కట్టుకొని, తిరునామాన్ని దిద్ది, నిష్ఠతో సుప్రభాత పఠనం చేస్తున్నాడు. ఉచ్చారణ స్పష్టంగా వుంది. కంఠం ఆర్ద్రతతో కూడి వుంది. వింటున్న రంగనాథానికి మనసెంతో ప్రశాంతంగా వుంది. రాత్రి సంపత్తు అన్న మాటలే ఆయన చెవుల్లో రింగుమంటున్నాయి.

''మేము ఎంతమంది వచ్చినా, ఉచిత దర్శనానికే పోతాము సార్, ఎన్ని గంటలు పట్టినా సరే. ఐదు నూర్ల తక్కువ హుండీలో వేయము. తిరుపతి నుంచి కొండపైకి నడిచివచ్చి మళ్లీ దర్శనం తరువాత కూడా నడిచే దిగుతాము. అది మా ఆచారము. వేణ్ణీల్లూ, విందుభోజనాలు కొండమీద తాకము మేము.

వీట్టునుంచి, తెల్లవారి మూడు మణికే బస్సులో ఎగబడి ఏడుగంటలకంతా మలై పైకి చేరిపోతును. గుండు కొట్టించి, స్నానం చేసి నిష్టగా ఫ్రీ దరిశనం లైన్లో ఎంటరై, దర్శనం చేసుకోని, బయట కచ్చిందాకి ఏమీ తినను. అదిదా నిజమైన భక్తికి గురుతు అంటాడు మా చిట్టప్ప. మళ్లికూడా హోటల్ గీటల్ పోకుండా దేవస్థానం వాళ్ల అన్నదాన సత్రానికి పోయి కడుపునిండా సాపాటు చేస్తాను. అదే పెరుమాళ్ ప్రసాదం అనుకుంటా...

ఇక సాయంకాలం వరకు పాపనాశనం, ఆకాశగంగా, శిలాతోరణం, వేదపాఠశాల, గార్డెన్లూ అవీ చూసుకొని, కాటేజి చేరుకొని, ఫ్రెష్‌గా స్నానంచేసి.. పంచె, ధోవతి ధరించి గరుడవాహనం బయల్దేరే చోటుకి చేరిపోతును. మర్నాడు పొద్దునే తిరుచానూరు, కపిలతీర్థం అదీ చూసుకోని సాయంత్రానికి మా వూరు చేరిపోతును.'' అంటూ పరవశంగా చెప్తుంటే... రంగనాథానికి ఏదో జ్ఞానోదయం అయినట్టు తోచింది.

ఇంతలో... శేఖరం గాబరాగా లేచి కంగారుగా.. ''గుడ్మాణింగ్ సార్...మీరు త్వరగా స్నానం ముగించి రెడీ ఐతే, అల్లుడు గార్ని పికప్ చేసుకొని, మయూరాలో బ్రేక్‌ఫాస్ట్ చేసి...గరుడసేవకి..బ్రేక్ దర్శనానికి సెల్లార్ టికెట్లు రెకమండేషన్ కోసం ట్రై చేస్తాను సార్.. ఇంకానేమో...'' అంటున్న శేఖరంతో-

''అక్కర్లేదు శేఖరం...నేను స్నానం ముగించుకుని సంపత్తుతో బాటు ఉచిత దర్శనానికి క్యూలో వెళ్లిపోతాను. నువ్వు మా అల్లుడిగారి గది ఖాళీ చేయించి, తిరుపతికి వెళ్ళిపో.. నేను సాయంత్రం ఏదో ఒక వాహనం పట్టుకుని నగరానికి వెళ్లిపోతాను. ఇప్పటికే నా కోసం చాలా కష్టపడ్డావు. ఇక శ్రమ పడొద్దు. అలాగే.. పనిలో పనిగా జోన్-వన్‌కు ట్రాన్స్‌ఫర్ కోసం వెంటనే నీ అప్లికేషన్ ఒకటి నాకు ఫార్వార్డు చేయించు. దాని సంగతి నేను చూసుకుంటాను.'' అంటూ శాంతంగా చిరునవ్వుతో అభయమిస్తున్న- రంగనాథంగారివైపు అర్థంగాని వాడిలా అయోమయంగాచూస్తుండిపోయాడు శేఖరం. అది కలా నిజమా అన్నట్టు...

దూరంగా తిరుమల గుడి జేగంటలు... గాలిలో తేలుతూ మృదుమధురంగా విన్పిస్తున్నాయి.

★